


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 29 డిసెంబర్ 2025


## అనుమతుల పేరుతో...

# అక్రమ మట్టి తవ్వకాలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

అభివృద్ధి పనుల పేరుతో ప్రభుత్వ భూముల నుంచి సహజ వనరులను కొందరు ప్రైవేటు వ్యక్తులు నిర్లక్ష్యంగా, నిబంధనలకు విరుద్ధంగా దోచుకుంటున్న ఘటనలు కొండాపూర్ మండలంలో కలకలం రేపుతున్నాయి. హైవేలు, రోడ్ల అభివృద్ధి అవసరమని చెబుతూ మైనింగ్%-%రెవెన్యూ అనుమతులు తీసుకొని, ఆ ముసుగులో పరిశ్రమలు, ప్రైవేటు వెంచర్లకు మట్టిని తరలిస్తున్న అక్రమ వ్యాపారం రెండు సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మూడు గ్రామాల శివార్లలో అక్రమ తవ్వకాలు కొండాపూర్ మండల పరిధిలోని తేర్‌పోల్ గ్రామ శివారు సర్వే నెం. 34 (ప్రభుత్వ భూమి) ముని దేవునిపల్లి శివారు సర్వే నెం. 92 (ప్రభుత్వ అసైన్మెంట్ భూమి) గొల్లపల్లి శివారు %-% సర్వే నెం. 72, 75 (ప్రభుత్వ భూములు) ఈ ప్రాంతాల్లో మైనింగ్ అనుమతుల పేరుతో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అనుమతుల్లో పేర్కొన్న పరిమితులు, మ్యాప్‌లను పక్కనపెట్టి ఎక్కడ పడితే అక్కడ భారీ గుంతలు తవ్వుతూ కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రాత్రింబవళ్లు డంపర్ల మోత**

పెద్ద పెద్ద డంపర్లతో రాత్రింబవళ్లు తేడా లేకుండా మట్టి తరలింపులు జరుగుతున్నాయి. దీని వల్ల గ్రామ రహదారులు పూర్తిగా ధ్వంసమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి పశువులు పడిపోవడం, ప్రాణ నష్టం జరిగే ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

**30%-%40 ఏళ్లుగా కొనసాగుతున్న మైనింగ్ దందా**

తేర్‌పోల్ శివారులోని 34వ సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో గత 30-40 సంవత్సరాలుగా మినరల్స్ పేరుతో పలుగురాయి తవ్వకాలు సాగుతున్నాయి. ప్రైవేట్ వ్యక్తులు అనుమతుల పేరుతో 20 -30 గజాల లోతు వరకు రాళ్లు తవ్వి కోట్ల రూపాయల ఆదాయం పొందారని గ్రామస్తుల ఆరోపణ.

మిగతా 7 లో..

# ఘనంగా 'సయోనారా 2025'

- ⇨ఐఐటీ రమయ్యా ఇస్టా ఇన్స్టిట్యూషన్స్‌లో విద్యార్థుల వీడ్కోలు వేడుకలు.
- ⇨మధుర జ్ఞాపకాలతో 'సయోనారా 2025'
- ⇨భవిష్యత్‌కు బాటలు వేసిన 'సయోనారా 2025'
- ⇨సయోనారా 2025 ఘన విజయం

**అమీన్ పూర్ మేజర్ న్యూస్.....**

విద్యా విలువలు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలే ధ్యేయంగా ఐఐటీ రమయ్యా ఇస్టా ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సయోనారా 2025' వీడ్కోలు వేడుకలు అమీన్ పూర్ జిహెచ్ఎంసి లని ఐ కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి. విద్యార్థుల జీవితంలో మరపురాని ఘట్టంగా నిలిచేలా ఈ కార్యక్రమాన్ని సంస్థ నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు సంస్థ అధ్యాపక బృందం, పరిపాలనా అధికారులు, ప్రత్యేక అతిథులు భారీగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి సంస్థ చైర్మన్ కోట కార్తీక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్య అనేది కేవలం డిగ్రీలు సాధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే అసలైన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సంస్థలో విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేసే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు వీడ్కోలు చెప్పడం ఒకవైపు ఆనందాన్ని, మరోవైపు భావోద్వేగాన్ని కలిగించే సందర్భమని పేర్కొంటూ, ఇక్కడ పొందిన జ్ఞానం, అనుభవం వారి జీవితాల్లో విజయం సాధించేందుకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం




మిగతా 2 లో..

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

⇨ మాజీ మంత్రి హరీష్ రావు



నూతన సర్పంచ్లు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రవు అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేట మండలంలో ఇటీవల నూతనంగా గెలిచిన పలువురు సర్పంచ్లు. ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి అధ్వర్యంలో మాజీ మంత్రిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం ఆయన నూతన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ. కోణం అంజయ్య. రవీందర్, మన్నె కృష్ణ, నర్సింహాచారి తదితరులున్నారు.

## ఆశా పరిశ్రమతో

# ప్రాణాలకు గండం..

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

- ⇨పరిశ్రమను వ్యతిరేకించే వరకూ.. అడ్డు కుందాం..
- ⇨గ్రామ సభలో గ్రామస్తుల తీర్మానం

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మల్గి గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీ ఆశా ఆల్డిహైడ్స్ అండ్ అడ్హెసివ్స్ ప్రైవేట్ లిమిటెడ్' పరిశ్రమను వ్యతిరేకించి ఈ ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడుకుందాం అంటూ గ్రామస్తులంతా ముక్తం కంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు తీర్మానించారు. ఇందులో భాగంగానే ఆదివారం నాడు మండలంలోని మల్గి గ్రామ సర్పంచ్ అమినబి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు వై. అశోక్ కుమార్, ప్రతినిధి ఆర్. లక్ష్మిలు పాల్గొని మాట్లాడారు. శ్రీ ఆశా ఆల్డిహైడ్స్ అండ్



మిగతా 2 లో..

# ఘనంగా 'సయోనారా 2025'






(మొదటి పేజీ తరువాయి..)

చేశారు.డైరెక్టర్ వినోద్ మాట్లాడుతూ విద్య ఒక్కటే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే ఆయుధం అని పేర్కొన్నారు. కష్టపడితే లక్ష్యాలు తప్పక సాధ్యమవుతాయని, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ఉద్యోగ లక్ష్యంతోనే కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వం, విలువలతో కూడిన విద్యే జీవితంలో శాశ్వత విజయానికి మార్గమని అన్నారు. ఐఐటీ రమయ్యా ఇస్టా ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే విధంగా నాణ్యమైన విద్య, ప్రాయోగిక నైపుణ్యాలు అందిస్తోందని తెలిపారు. ఈ రోజు విద్యార్థులు కళాశాలకు వీడ్కోలు పలికినా, ఇక్కడ పొందిన జ్ఞానం, అనుభవం జీవితాంతం వారికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

విద్యార్థుల విద్యా ప్రతిభ, క్రమశిక్షణ, సహపాఠ్య కార్యక్రమాల్లో వారి ప్రతిభను గుర్తిస్తూ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, భావోద్వేగ ప్రసంగాలతో వేదిక ఉత్సాహంగా మారింది.

భావోద్వేగ క్షణాలు

విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో మార్గదర్శకులుగా నిలిచిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు. అధ్యాపకులు కూడా విద్యార్థుల భవిష్యత్ ప్రయాణం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

నాణ్యమైన విద్యకు నిదర్శనం..

'సయోనారా2025' వేడుకలు ఐఐటీ రమయ్యా ఇస్టా ఇన్స్టిట్యూషన్స్ నాణ్యమైన విద్య, విలువలతో కూడిన శిక్షణకు నిదర్శనంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ, వారి భవిష్యత్ ప్రస్థానానికి దిశానిర్దేశం చేసిన వేడుకగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నిర్వాహకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## అనుమతుల పేరుతో...

# అక్రమ మట్టి తవ్వకాలు

(మొదటి పేజీ తరువాయి..)

గుట్టలు, చెట్లు, మట్టి లేకుండా అమ్మేసి పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేశారని ఆందోళన వ్యక్తమవుతోంది.

అటవీ అనుమతులు అవసరం కాదా?

ప్రభుత్వ భూముల్లో, చెట్లు తొలగిస్తూ మట్టి తవ్వకాలు చేయాలంటే మైనింగ్%-%రెవెన్యూ అనుమతులతో పాటు అటవీ శాఖ అనుమతులు కూడా తప్పనిసరి. కానీ అరకొర అనుమతులతోనే విచ్చలవిడిగా తవ్వకాలు సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందన్న విమర్శలు వస్తున్నాయి.

ప్రశ్నించిన వారిపై బెదిరింపులు

గ్రామస్తులు ప్రశ్నిస్తే "మాకు అనుమతులు ఉన్నాయి అడ్డొస్తే పోలీస్ కేసులు పెడతాం" అంటూ బెదిరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ఎవరికో వేగంగా అనుమతులు%ఔ% ఎవరికో నెలల తిప్పులు కొంతమందికి రాజకీయ పెద్దల అండదండలతో వారంలోపే అనుమతులు వస్తున్నాయని, సాధారణ వ్యక్తులు మాత్రం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికారుల నిఘా ఎక్కడ?ఎంత మట్టి తరలిస్తున్నారు?అనుమతుల్లో పేర్కొన్న పరిమితుల మేరకే తవ్వకాలు జరుగుతున్నాయా?భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా?ఇలాంటి అంశాలను పరిశీలించాల్సిన రెవెన్యూ, మైనింగ్, అటవీ శాఖ అధికారులు ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.కలెక్టర్‌కు వినతిప్రభుత్వ భూములు, సహజ వనరులను అభివృద్ధి పేరుతో అక్రమంగా దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిముని దేవునిపల్లి, తేర్‌పోల్, గొల్లపల్లి, హరిదాస్‌పూర్, మన్‌సన్‌పల్లి, కోనాపురం గ్రామాల ప్రజలు కలెక్టర్‌ను కోరుతున్నారు. త్వరలోనే కలెక్టర్‌ను కలిసి ఈ అక్రమాలపై పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు చెబుతున్నారు

## రోడ్డుకి ఇరువైపులా చెట్ల తొలగింపు.....

మద్దూర్/మేజర్ న్యూస్....



మండలంలోని హనుమ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల శిబ్బి తండాలో గ్రామ సర్పంచ్ బాదావత్ లలిత శ్రీనివాస్ రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లతో పాటు వీధుల గుండా రోడ్డుకి ఇరువైపులా మొలసిన పిచ్చి మొక్కలను ఆదివారం డోజర్ ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు గ్రామాభివృద్ధిలో భాగమై సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగావత్ మోహన్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా పరిశ్రమతో ప్రాణాలకు గండం..

(మొదటి పేజీ తరువాయి..)

అడ్హెసివ్స్ ప్రైవేట్ లిమిటెడ్' పరిశ్రమ ఈప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలు వ్యాధుల బారి న పడే అవకాశం ఉందన్నారు. ఈ పరిశ్రమ వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, పుట్టబోయే పిల్లల్లో అంగవైకల్యం సంభవించే ప్రమాదం ఉందని, మంజీరా నదికి సమీపంలో ఈ ప్లాంట్ ఉండటం వల్ల హైదరాబాద్ వరకు తాగునీరు కలుషితమవుతుందన్నారు. ?ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూపొందించిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో భారీ లోపాలున్నాయన్నారు. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో ఉన్న ఈ ప్రాజెక్టు వల్ల పక్కనే ఉన్న బీదర్ నగరం, మరో 28 కర్ణాటక గ్రామాలు ప్రభావితమవుతాయని, కానీ వారిని ఈ నివేదికలో పరిగణనలోకి తీసుకోలేదని ధ్వజమెత్తారు. కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు లేకుండా రాష్ట్ర స్థాయి అనుమతులతో పరిశ్రమను ముందుకు తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా అత్యంత ప్రమాదకరమైన ఫినాల్, మెథనాల్ వంటి రసాయన పరిశ్రమను గ్రామంలోకి తీసుకురావడం నిశ్శబ్ద విధ్వంసమేనని మండిపడ్డారు. అందుకు ?జనవరి 3న నిర్వహించే 'చలో' ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకించాలని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి వ్యతిరేకించాలని కోరారు. ఈ గ్రామసభలో మల్గి సర్పంచ్ అమినబి, ఉపసర్పంచ్ మంగళ మామిడి, మాజీ సర్పంచ్ జె మారుతి గ్రామస్తులు సంజీవరెడ్డి, సిద్దన్న పాటిల్, దామరగిద్ద అజిముద్దీన్, రాజు బడక, మహేష్ రెడ్డి బెల్లాపూర్, అనిల్ మల్గి, పాతల్ బోడి మొగులప్ప, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, భోజనాత్, హాటీ మల్లప్ప తదిరులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వారా దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం

గజ్వేల్, మేజర్ న్యూస్ :




భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను ఆదివారంనాడు గజ్వేల్ ఏసీపీ నర్సింలు, జూనియర్ సివిల్ జడ్జి స్వాతి కి అందజేసిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు, జడ్జి స్వాతి గౌడ్ మాట్లాడుతూ... భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి ఆహ్వాన అందడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు రామభక్తి అమోఘం అని కొనియాడారు. అందరిని దైవ భక్తిలో పాల్గునేలా చేస్తు వారికీ ముక్తి మార్గాన్ని చూపించడం అభినందనీయమన్నారు. ఉత్తర ద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శనం భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు.

## తెల్లాపూర్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర

రామచంద్రపురం మేజర్ న్యూస్



పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్లో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతరలో స్వామి వారిని దర్శించుకుని, ఒక లక్ష రూపాయల కానుక సమర్పించిన లితెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ కృతజ్ఞతలు తెలిపి సత్కరించిన ఆలయ కమిటీ



# మన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహణ

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు,కిసాన్ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ “మన్ కీ బాత్” కార్యక్రమం సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ హాజరైనారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిబి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతుల కోసం ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పొడిగించడం వలన రైతు కూలీలకు ఎక్కువ రోజులు పని కల్పించి వారికి ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించారన్నారు అలాగే పనిచేసిన వారం రోజుల్లోనే వారి ఖాతాల్లోకి డబ్బు అందే విధంగా రూపకల్పన చేశారని చెప్పారు భారత ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని భవిష్యత్తులో రైతులకు ఇంకా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి రాజేశ్వరరావు దేశ్పాండే కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రతాపరెడ్డి పోచారం రాములు మండల నాయకులు జిల్లా మండల నాయకులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పిజెఆర్ సేవలు చిరస్మరణీయం

## పిజెఆర్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు మేజర్ న్యూస్**





కార్మిక రంగానికి, బడుగు బలహీనవర్గాలకు మాజీ మంత్రి, కార్మిక నాయకులు పి. జనార్దన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పిజెఆర్ 18 వ వర్ధంతి పురస్కరించుకుని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని.. పీజెఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని కార్మిక రంగ సంక్షేమం కోసం వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పీజెఆర్ అని కొనియాడారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని కార్మికుల హక్కుల పరిరక్షణలో పిజెఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. నిరంతరం బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం తపించిన పి జి ఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం బిఆర్టియు కిర్బీ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కిర్బీ కార్మిక సంఘం నాయకులు మాధవరావు, యాదగిరి, వెంకటేష్, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ అబ్జర్వర్ గా రేబర్తి పిఈటికీ ఆహ్వానం.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర హ్యాండ్ బాల్ అబ్జర్వర్ గా మద్దూరు మండలంలోని రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా పనిచేస్తున్న ఎండి రఫత్ ఉమర్ ను ఆహ్వానించినట్లు ఎంఈఓ వరదరాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లో ఈ నెల 28, 29, 30 తేదీలలో జరుగుతున్న స్కూల్ గేమ్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర 0/0 డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం ఈ హ్యాండ్ బాల్ క్రీడలకు అబ్జర్వర్ గా వెళు న్న పి ఈ టి రఫత్ ఉమర్ ను మండల విద్యాశాఖ అధికారి వరదరాజు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను, ఉపాధ్యాయులు శిరీష, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, కవిత, తిరుమలేశు లు అభినందించారు.

# ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిని అంజి జన్మదిన వేడుకలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఆత్మీయులు,శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా అంజి రాయికోడ్ లో కొలువుదీరిన భద్రకాళి సమేత వీరభద్రేశ్వరుడిని దర్శించుకుని స్వామివారి ఆశీసులు తీసుకున్నారు అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఆత్మీయులు, శ్రేయోభిలాషులు తదితరులు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



# ఉచిత హెల్త్ క్యాంపులో పాల్గొన్న ఎమ్మెల్యే

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో సదాశివపేట అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు...ఈ సందర్భంగా క్యాంపులో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు...ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన సూచించారు...ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు సహకరించిన నిర్వాహకులు, వైద్య బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు..కార్యక్రమం లో అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు రమణ కిరణ్,. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామం లోని వెంకటాచల దివ్య క్షేత్రంలో ఈ నెల 30 వ తారీకు నాడు జరిగే ముక్కోటి ఏకాదశి మహోత్సవంకు రావాల్సింది గా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జాగారెడ్డిని మర్యాదపూర్వకంగా.ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఆలయ కమిటీ చైర్మన్ చిలివరీ వెంకటేశం,%జణజ% చైర్మన్ గడీల రాంరెడ్డి, మల్లారెడ్డి. సోలాపురం రాజు. మునిపల్లి సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేదలపై మోడీ సర్కార్ కక్ష సాధింపు

**అందోల్ మేజర్ న్యూస్:**




పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని తొలగించేందుకు కేంద్రం చేస్తున్న దుశ్చర్యలకు నిరసనగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, మాజీ కౌన్సిలర్ ఎస్. సురేందర్ గౌడ్, పట్లోళ్ల ప్రవీణ్, కోరబోయిన నాగరాజు, మాజీ ఎంపిటిసి డిజి వెంకటేశం, సర్పంచులు సునీత అశోక్, సునీత మహిపాల్, పృధ్వి రెడ్డి, మల్లేశం, రవీందర్, సునీత మహిపాల్, గజేందర్ గౌడ్, మల్లేశ్వరి, హనుమంతు, డైరెక్టర్ చిట్యాల మధు, నాయకులు డీ. శ్రీనివాస్, గుర్రం కృష్ణ, ప్రవీణ్, రాజశేఖర్ జి షాన్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధులకు స్వెటర్ల పంపిణీ

**అందోల్ మేజర్ న్యూస్:**



అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో ఆదివారం పెన్షన్‌దారులు, నిరూపేద వృద్ధులకు హైద్రాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రామ శాస్త్రి సహకారంతోగ్రామ మాజీ సర్పంచ్ రవిశంకర్, యువత నాయకులు తెనుగు రాజన్న ఆధ్వర్యంలో స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ శాస్త్రీ మాట్లాడుతూ పేదలకు సేవచేయాలనే సంకల్పంతో ప్రతియేటా సేవాల కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేయడమే తన ధ్యేయమని, సేవచేయడంలోనే ఆనందం ఉందన్నారు. తమ గ్రామంలో పేదలకు శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్వెటర్లను పంపిణీ చేయడానికి ముందుకు రావడం పట్ల మాజీ సర్పంచ్ రవిశంకర్, యువత నాయకుడు తెనుగు రాజన్నలు హర్షం వ్యక్తం చేశారు. మునుముందు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 300 మంది పెన్షన్ దారులు, మహిళలు, పురుషులకు స్వెటర్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరప్ప, మాజీ ఎంపిటీసీ వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు బిక్షపతి, ఇమ్రాన్, శ్రీశైలం, గ్రామ నాయకులు సత్యనారాయణ, శ్యామగౌడ్, అడివయ్య, డా.రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చంద్రయ్య, రవిగౌడ్, లింగం, బుచ్చయ్య, రాజన్న యువసేన నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై గ్రేటర్ బొల్లారంలో కాంగ్రెస్ నాయకులు నిరసన



**జిన్నారం మేజర్ న్యూస్:**

పేదలు,గ్రామీణ కూలీలకు భరోసాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడం పై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి'ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి పీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ పేదలు, కూలీలకు ఉపాధి హామీ పథకం భరోసాగా ఉండేది అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే గాంధీ పేరు మార్పుతో కుట్ర పన్నిందన్నారు. కేంద్రం వైఖరిని అడుగడుగున ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్లరు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చంద్రారెడ్డి, రాజ్ గోపాల్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, నరేందర్, ధర్మరావు, శేఖర్, రాజు, శీను, లక్కన్, దిగంబర్, యువజన నాయకులు బషీర్, శంకర్, శీను, ఇమ్రాన్, నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జాతరలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని.. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. హాజరైన తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, రాగం దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కురుమ సంఘం నాయకులు, భక్తులు.



# స్థానిక సంస్థల్లో కార్యకర్తలు సత్తా చాటాలి.

**కొండపాక, మేజర్ న్యూస్.....**

## కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే కాదు చింతమడక ఎమ్మెల్యే

## డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి




రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి అన్నారు కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రజల పుణ్య మఅని. గెలిచి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని వారు చింతమడక ప్రజలకు మాత్రం ఇంటికి 10 లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత మాత్రం దక్కుతుందన్నారు మనకు ఇల్లరికం లాంటివారని గజ్వేల్ నియోజకవర్గం ఓట్లేష ప్రజలకు మాత్రం ఏం చేశారో చెప్పాలని వారన్నారు వారి అబద్ధాల మాటలతోనే ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారుకొండపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భవ దినం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బైరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గెలుపొందిన సర్పంచుల సన్మాన సభలో పాల్గొని మాట్లాడుతూ, నియోజకవర్గంలో దాదాపు 90 మందికిపైగా సర్పంచులు గెలుపొందారని ఇది కాంగ్రెస్ కార్యకర్తల ఫలితమేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఇదే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి జెడ్పీ చైర్మన్ సీటును కైవసం చేసుకునేలా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి , పొన్నం ప్రభాకర్ సహకారంతో ప్రత్యేక నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం లో పనిచేసిన సర్పంచులకు సకాలంలో బకాయి బిల్లులు చెల్లించక ఇప్పటి వరకు చాలామంది అప్పుల్లో కూరుకొని ఆత్మ హత్య చేసుకున్నారన్నారు. ఈ పాపం ముమ్మాటికి బిఆర్ఎస్ పార్టీదే అని విమర్శించారు... కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ,మాజీ డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి,సర్పంచులు బూర్గుల మానస, గంగాధర్, వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, నాయకులు సురేందర్ రావు, గజ్వేల్ సుదర్శన్, మహదేవ్,కనకరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు...

## సైనికుడిగా దేశానికి సర్పంచ్ గా గ్రామానికి సేవ

# అభివృద్ధికి వినోద్ నాయక్ సొంత నిధులు





**కొండాపూర్ మేజర్ న్యూస్**

శివన్నగూడెం గ్రామ అభివృద్ధి దిశగా యువ సర్పంచ్, వినోద్ నాయక్ సొంత నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు గ్రామంలోనీ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన పనులలో భాగంగా జేసీబీతో మట్టి లెవలింగ్ పనులను స్వయంగా ప్రారంభించారు. వినోద్ పేరులోనే విజయ పరంపరవినోద్ నాయక్ నాయనమ్మ గతంలో సర్పంచ్‌గా పనిచేయడం, ప్రస్తుతం వినోద్ నాయక్ రెండోసారి అఖండ విజయంతో గెలుపొందడం శివన్నగూడెం గ్రామంలో అభివృద్ధికి బలమైన పునాదిగా మారింది. వినోద్ పేరులోనే విజయముందని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విజయోత్సాహంతో గ్రామ అభివృద్ధికి తొలి అడుగులు వేస్తూ సొంత నిధులతో పనులు ప్రారంభించడం విశేషం.పాఠశాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యంగ్రామ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని భావించిన వినోద్ నాయక్, పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. పాఠశాలల్లోని మరుగుదొడ్లు, బాత్రూంలకు మరమ్మత్తులు చేయించడంతో పాటు, త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు భద్రతతో చదువుకునేలా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.యువతకు క్రీడా ప్రోత్సాహంగ్రామ యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలనే ఉద్దేశంతో వినోద్ నాయక్ ఉచితంగా వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారుసైనికుడిగా దేశానికి%౫%సర్పంచ్‌గా గ్రామానికి సేవఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ,"నాడు దేశ సేవ కోసం సైనికుడిగా పనిచేశాను. నేడు గ్రామ అభివృద్ధి కోసం నా వంతు బాధ్యతగా శివన్నగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను" అని స్పష్టం చేశారు.పాలకవర్గం, యువత, గ్రామస్తుల భాగస్వామ్యంఈ అభివృద్ధి కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినోద్ నాయక్‌కు తమ మద్దతు తెలిపారు. శివన్నగూడెం గ్రామంలో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అన్నారు దేశ నిర్మాణం లో ఎంతో మంది కాంగ్రెస్ నాయకుల ఆస్తులు, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ముందుకు వెళ్లారని అన్నారు 140 ఏళ్ల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ అన్నారు ఈ రోజులో బీజేపీ పార్టీ కి సంబంధించిన సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారాలు కాంగ్రెస్ నాయకులు ఫోటోలు మార్పింగ్ చేసి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని యువత వారి కుట్ర ను గ్రహించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు,సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మండల అధ్యక్షులు సిద్దన్న, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు జార్జ్, బుచ్చి రాములు, నర్సింహారెడ్డి,నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్,మహేష్, శ్రీకాంతగౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, చింటూ గౌడ్, బల్వంత్ రెడ్డి, అనిల్, చారి, తదితరులు పాల్గొన్నారు.

## టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామం లోని వెంకటాచల దివ్య క్షేత్రంలో ఈ నెల 30 వ తారీకు నాడు జరిగే ముక్కోటి ఏకాదశి మహెూత్సవంకు రావాల్సింది గా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జాగారెడ్డిని మర్యాదపూర్వకంగా.ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఆలయ కమిటీ చైర్మన్ చిలివరీ వెంకటేశం,%జణజ% చైర్మన్ గడీల రాంరెడ్డి, మల్లారెడ్డి. సోలాపురం రాజు. మునిపల్లి సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో జాతీయ ఉపాధి హామీ పథకం లో మహాత్మ గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసనలు చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై కేంద్రం ప్రభుత్వం వైఖరికి నిరసనగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాయికోడ్ లో ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు గాంధీ చిత్రపటలతో పీఎం డౌన్ డౌన్,ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈయొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోల్ల అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మండల కాంగ్రెస్ యుత్ అధ్యక్షుడు విదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మండల కాంగ్రెస్ యుత్ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ డిసిఎంఎస్సి చైర్మన్ సిద్ధన్న పటేల్,బస్వరాజ్ పటేల్, శ్రీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మరియు వివిధ గ్రామాల నుతన సర్పంచులు ఉప సర్పంచు లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు





## చిట్కుల్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు మేజర్ న్యూస్**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహెూత్సవాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న రాములు యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాగభూషణం, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, గ్రామస్థాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా నిరసనలు



**రేగోడు మేజర్ న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు , మాజీ జెడ్పిటిసి యాదగిరి,మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు మియా లు పార్టీ శ్రేణులతో కలిసి జెండా ఆవిష్కరించి మండల కేంద్రమైన రేగోడులో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం, పీఎం నరేంద్ర మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా జాతిపిత మాత్మ గాంధీ ప్లకార్డ్లతో నిరసన వ్యక్తం చేసి భారీ ర్యాలీతో రేగోడు బస్టాండ్ లోని గాంధీ చౌక్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్ లు పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతూ నిరుపేదల కోసం వలసలు అరికట్టడానికి సుమారు 20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వలసలు ఆపడానికి పేదల కోసం జాతిపిత మహాత్మా గాంధీ పేరు నామకరణం తో జాతీయ ఉపాధి హామీ పథకం ఏర్పాటు చేసిందని, మోడీ సర్కార్ ఓ దేవుడు పేరు నామకరణం చేసి 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అని జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. యధావిధిగా జాతిపిత మాత్మ గాంధీ పేరును కొనసాగిస్తూ కూలీల వలసలు ఆపేందుకు 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించి వంద రోజుల పని దినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పండరి, ఆనందం,సంగ్యా నాయక్,రవికుమార్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్,పోలీస్ కృష్ణ, ఏఎంసి డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా,సంగమేశ్వర్,లక్ష్మణ్, భద్రారెడ్డి, నాయకులు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుపిర్యా నాయక్,మాజీ సర్పంచ్ నర్సింలు,పట్లోళ్ల మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ లు సాగర్,గోపాల్ నాయక్,ర్యాకల బస్వరాజ్,బిషప్, రాచన్న, డాక్టర్ శివరాజ్, డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా సత్తు. మహిపాల్ రెడ్డి....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**





తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా సత్తు మహిపాల్ రెడ్డి , ప్రధాన.కార్యదర్శిగా కుదరత్ అలీ, ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు,ముస్త్యాల యాదగిరి,కోశాధికారిగా కుడిక్యాల సంపత్ ,సహాయ కార్యదర్శిగా గొట్టం కోటేశ్వర్,శ్రీనివాస్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు గా ప్రశాంత్, చెరుకు సతీష్, గుంటి పల్లి శ్రీనివాస్,ధర్మపురి సందీప్, తిరుపతి ,జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వరియోగుల మురళీధర్ స్వామి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ,కన్వీనర్ మామిడి సోమయ్య,కో కన్వీనర్లు ఆనందం,తన్నీరు శ్రీనివాస్,బండి విజయ్,వల్లాల జగన్, కుడితాడి బాపురావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ అనాదిగా జర్నలిస్టులకు ఎన్నో రకాల సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ లో సమగ్రంగా పని చేయకపోవడం వల్లే జర్నలిస్టులకు కష్టాలు తప్పడం లేదని అన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా జర్నలిస్టుల హక్కుల గురించి నిరంతర పోరాటం కొనసాగుతూనే ఉందని తెలిపారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న తన పదవీపా కాలం పూర్తి కావస్తున్న కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎటువంటి కృషి చేయకపోవడం బాధాకరమని అన్నారు. అక్రెడిటేషన్ కార్డులో కూడా కోత విధిస్తూ ఈ ప్రభుత్వం జీవో తీసుకురావడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామన్నారు. జిల్లాలో యూనియన్ జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాడుతూ రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మహాసభలకు సమాయత్తం అవుతుందన్నారు. మహాసభల ద్వారా జర్నలిస్టుల గలం ప్రభుత్వానికి వినిపించి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.



# ఈనెల 30న జరగనున్న వైకుంఠ ఏకాదశి సందర్భంగా.సంబంధిత అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించి రివ్యూ నిర్వహించిన.. దుబ్బాక ఎమ్మెల్యే



ఈనెల 30న జరిగే వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన క్యూలైన్లు తాగునీటి సదుపాయం శౌచాలయాలు విద్యుత్ సరఫరా పారిశుద్ధ్య ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేవాలయం పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని సూచించారు. వైకుంఠ ఏకాదశి రోజున భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశమున్నందున భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీస్ మున్సిపల్ విద్యుత్ శాఖ ఆరోగ్య శాఖ అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంక్షలు వాహనాల పార్కింగ్ రాకపోకల నియంత్రణ విషయాల్లో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వివిధ శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శ్రీ బాలాజీ దేవాలయానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే దేవాలయంలో నిర్వహించిన భగవద్గీత పారాయణంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి వారి ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యాన్ని కొనియాడారు.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు పోలీస్ శాఖ మున్సిపల్ అధికారులు దేవాలయ కమిటీ ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు.

**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేర్యాల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండు వద్ద పట్టణాధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, మండలాధ్యక్షులు కొమ్ము రవి మరియు ఆత్మ కమిటీ చైర్మెన్ జక్కుల తిరుపతి,సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,నామినేటెడ్ డైరెక్టర్లు మహిళా యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దుబ్బాక మేజర్ న్యూస్...**

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య రాజకీయాలకు పునాది వేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని 1885 డిసెంబర్ 28న ముంబైలో స్థాపించిన అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ దీనికి మొదటి అధ్యక్షుడుగా వోమేశ్ చంద్ర బెనర్జీ వ్యవహరించడం జరిగిందని తెలిపారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో (1885%-%1947) కాలంలో భారత స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ పార్టీ వెన్నెముకగా నిలిచి ప్రధాన నాయకులు మహాత్మా గాంధీ అహింస సత్యాగ్రహం సిద్ధాంతంతో పాటు జవహర్‌లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎందరో మహా నాయకుల సారథ్యంలో 1947 ఆగస్టు 15న భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. స్వాతంత్ర అనంతరం పాలన (1947%-%1964)భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో రాజ్యాంగ అమలు, ప్రజాస్వామ్య బలోపేతం భారీ నీటి పారుదల ప్రాజెక్టులు కృషి చేశారని తెలిపారు.ఇందిరా గాంధీ(1966–1984)హయాంలో బ్యాంకుల జాతీయీకరణ, గరీబీ హటావో నినాదం,1971 యుద్ధ విజయం సాధించడం జరిగిందని తెలిపారు.రాజీవ్ గాంధీ (1984%-%1989) హయాంలో ఐటీ టెలికాం విప్లవానికి నాంది యువ నాయకత్వానికి ప్రోత్సాహం ఇవ్వడం జరిగిందని తెలిపారు. తర్వాత ఏర్పడిన యుపిఎ ప్రభుత్వాలు (2004%-%2014) మన్‌మోహన్ సింగ్ ప్రధాని హయాంలో ఆర్థిక వృద్ధి, అర్ టి ఐ చట్టం, ఏం జి ఎన్ అర్ ఈ జి ఏ ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి దేశ ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని ఈ సందర్భంగా తెలియజేసిన పాతూరి వెంకటస్వామి గౌడ్ కమలాకర్. 2014 నుండి ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పైన ప్రజాస్వామ్య పరిరక్షణ సామాజిక న్యాయం రాజ్యాంగ రక్షణ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి పైన నిరంతరం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిదిలిస్తుందని అది ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియ అని చెప్పడం దారుణమని తెలిపారు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు రోజ్ గార్ నిధులని, 13వ 14 వ ఫైనాన్స్ నిధులు కూడా నేరుగా గ్రామ పంచాయతీలకు ఇచ్చిందని ఈ విషయం రఘునందన్ రావు కు తెలవకపోవడం దాన్ని కొత్తగా సర్పంచ్ లకు చెప్పడం రఘునందన్ రావు చతురత అనుకుంటున్నారని కానీ దీని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. ముందుగా రఘునందన్ రావు మెదక్ ఎంపీగా దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారు. చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య మండల ప్రధాన కార్యదర్శులు కోనపురం బాల్ యాదవ్ సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్ ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కడవెరుగు రమేష్, చాట్లపల్లి బాలా గౌడ్, మల్లక్ మల్లేశం, మండల నరసింహులు, రేకులకుంట మల్లన్న డైరెక్టర్ షేర్వాపురం బాలరాజ్, కూడ వెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు, ఏనగంటి చంద్రం, మాజీ సర్పంచు పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరంధ రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, బండారి ఆశ గౌడ్, పాతూరి ప్రదీప్ రెడ్డి, పల్లె సుధాకర్ (లెజెండ్), రెడ్డి బాల్ నర్సు, జంగి బిక్షపతి, బి ఎల్లం, తిప్పనబోయిన స్వామి, మమ్మద్ సాజిద్, నిఖిల్, చౌదర్పల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# యువకులకు ఉపాధి లక్ష్యంగా పనిచేసి ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

## -ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేస్తాను

## -గుర్రాలగొంది సర్పంచ్ ఆకుల స్వప్న హరీష్

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేసి ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేస్తానని గుర్రాల గొంది సర్పంచ్ ఆకుల స్వప్న హరీష్ అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోనే రాజకీయ భవిష్యత్తు ప్రారంభమైందని, ఉన్నత విద్య చదివినప్పటికీ గ్రామానికి సేవ చేయాలనే తపనతో రాజకీయ ప్రవేశం చేసినట్లు చెప్పారు. మొదటిసారి సర్పంచ గా ఓటమి చవిచూసిన తనకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కృషితో ఎంపిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారనీ గుర్తు చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామస్తులు తన ప్యానెల్ (10 మంది వార్డు సభ్యులు) ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించి జిల్లాలోనే గుర్రాలగొంది గ్రామం ప్రత్యేకతను చాటిందన్నారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి, ఆశీర్వదించిన గ్రామస్తులకు జన్మతః రుణపడి ఉంటామని చెప్పారు. తనకు సహకరించిన గ్రామస్తులకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు, శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం...



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఆదివారం మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ.స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని.నెహ్రూ ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీలు సంక్షేమానికి, దేశాభివృద్ధికి కృషి చేశారన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు మచ్చ కుమార్,పులి సంతోష్, ఆలయచైర్మన్ జెల్లా ప్రభాకర్, యూత్ అధ్యక్షుడు కర్రావుల సందీప్,ఆయా గ్రామాల శాఖధ్యక్షులు,సర్పంచులు గూడెల్లి శ్రీకాంత్,రాజిరెడ్డి, తిరుపతి,ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు,నాయకులు రావుల నర్సయ్య,బైర సంతోష్,శెట్టి రాజు,పర్శ సంతోష్,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సుప్రీం ఆధ్వర్యంలో వైద్య శిబిరం..



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ముక్కీస కవిత సూచించారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం సుప్రీం హాస్పిటల్ కరీంనగర్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు శిరవేణి తిరుపతి,రాంరెడ్డి,సంకటి రాజు లు సుమారు 200మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి.ఉచిత మందులు అందజేశారు.రానున్న రోజుల్లో సుప్రీం హాస్పిటల్ సేవలు మరింత విస్తరించే విధంగా కృషి చేస్తామని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు తిరుపతి తెలిపారు. అనంతరం వైద్య బృందం సర్పంచ్ కవిత,ఉప సర్పంచ్ హరీష్ లను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ గంగాధర హరీష్, వార్డు సభ్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడవేరుగు లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**చేర్యాల మేజర్ న్యూస్...**

దేశ స్వతంత్యానికి పునాది వేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్నీ పురస్కరించుకుని కడవేరుగు గ్రామంలో పార్టీ జెండా గ్రామశాఖ అధ్యక్షుడు బాగోతం బాలచంద్రం పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు నీరటి.విజయ్,గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి రమేష్(గుప్తా), వార్డు మెంబెర్స్ మండల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ ను వెరే ప్రాంతానికి తరలించండి

## - ప్రజల అనారోగ్యాలకు కారణమవుతున్న డంపింగ్ యార్డ్

## - డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
గజ్వేల్, పిడిచెడ్ రొడ్డులో హన్ మాన్ టెంపుల్ దగ్గర ఉన్న డంపింగ్ యార్డు వలన అనంతరావుపల్లి, దాచారం, పిడిచేడ్, బయ్యారం, ర్యాగట్ల పల్లి, సింగాటం గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా మారిందని అలాగే హన్ మాన్ టెంపుల్ కు వచ్చే బక్తులకు డంపింగ్ యార్డు నుండి వచ్చే దుర్వాసన, వ్యర్థాలను కాల్చడం ద్వారా వచ్చే పొగవలన శ్వాసకోస వ్యాదులు వస్తున్నందున వెంటనే డంపింగ్ యార్డును వెరే ప్లేస్ కు తరలించి ప్రజల అరోగ్యాలను కాపాడాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ... గజ్వేల్ నుండి పిడిచేడ్ రొడ్డులో నల్లవాగు దగ్గర హన్ మాన్ పుణ్యక్షేత్రానికి సమీపాన ఉన్న డంపింగ్ యార్డు నుండి వస్తున్న దుర్వాసన, వ్యర్థాలను కాల్చుటంతో వచ్చే పొగవలన శ్వాస కొస వ్యాదులు, తలనొప్పి, కళ్ళ మంటల వ్యాదులతో హన్ మాన్ టెంపుల్ దగ్గరకు వచ్చే భక్తులతో పాటు డంపింగ్ యార్డు పక్కనే ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. డంపింగ్ యార్డు జనావాసాల మద్యలో కాకుండా నిర్మాణుష్యమైన ప్రాంతానికి తరలించి ప్రజల అరోగ్యాలను కాపాడలని ప్రభుత్వాన్ని కొరారు. ఒక వైపు ఇప్పటికి పర్టిలైజర్ మందులతో పండించిన పంటలతో రొజు,రొజుకు అనారోగ్యాల పాలవుతున్న ప్రజలకు ములిగేనక్క మిదా తాటికాయ పడ్డచందంగా డంపింగ్ యార్డులోని పొగ ను పిల్చుటం వలన మరింత అనారోగ్యాపాలవుతున్నరన్నారు. వెంటనే అధికారులు స్పందించి తక్షణమే దుర్వాసన రాకుండా, పొగ రాకుండా చూడాలి ప్రభుత్వ యంత్రాంగం స్పందించి వెరే ప్రాంతానికి డంపింగ్ యార్డును తరలించాలని కొరుతున్నాం.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం గజ్వేల్ పట్టణం లోనీ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించినారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఇటీవల ఉపాధి హామీ పథకానికి పేరు మార్చిన సందర్భంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ... పేదల పక్షాన నిలబడే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో కేంద్రంలో మోడీ సర్కార్ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సహించరానిదని, మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఘన కీర్తి పొందారని, వారిని దేశంతో పాటు ప్రపంచం కీర్తిస్తుందని అలాంటి మహాత్మా గాంధీ పేరు ఉపాధి హామీ పథకానికి తీసివేయడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, మండల ఇంచార్జ్ సుకేందర్ రెడ్డి, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన సర్పంచిని సన్మానించిన విశ్వకర్మ సభ్యులు

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ చెందిన దేవన్న గారి శేఖర్ కొల్చారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా కొల్చారం గ్రామానికి చెందిన విశ్వకర్మ సభ్యులు ఆదివారం కాళికాదేవి ఆలయంలో దేవన్న గారి శేఖర్ ని శాలువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ విశ్వకర్మ ప్రెసిడెంట్ కమ్మరి దుర్గాపతి కొల్చారం కారోబార్ వడ్ల ప్రభాకర్ చారి శ్రీనివాస్ చారి వడ్ల బ్రహ్మం చారి నర్సింలు చారి పాండురంగ చారి ఎల్లయ్య చారి దశరత్ చారి కృష్ణమూర్తి చారి శంకరయ్య చారి కరుణాకర్ చారి తదితర విశ్వకర్మ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధిహామీపై కేంద్రం నిర్లక్ష్యం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తెచ్చిన మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం అమలులో ప్రస్తుత కేంద్ర బీజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం ఉపాధిహామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడంపై కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు నారాగౌడ్, మురళిపంతులు, కుంట్ల రాములు, రాజన్గాడ్, సుభాష్ గౌడ్, గంగారెడ్డి, పెరుమాండ్లగౌడ్, రాజునాయక్, రాంచందర్, రవినాయక్ తదితరులున్నారు.



# ముదిరాజ్లు ఐక్యమత్యంగా ఉండాలి

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

ముదిరాజ్లు ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని దుద్యాల పీఠాధిపతి సర్వేశ్వర మహారాజ్ అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో ఇటీవల మండలంలో గెలిచిన ముదిరాజ్ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులను ఆయన శ్వాలువాలతో ఘనంగా సన్మానించారు. ముదిరాజ్లు పార్టీలకు అతీతంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ముదిరాజ్లు బీసి-డి నుండి బీసీ-ఎ లోకి మార్చాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పున్నయ్య. జోడు రవీందర్, వెంకటేశం, రమేష్, అశోక్, గాండ్ల సాయిలు, శంకరయ్య, కాగిత సాయిలు, మల్లేషం తదితరులున్నారు.

# ఘనంగా 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**
మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా 141వ సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఎగరేసి స్వీట్లు పంచుకున్నారు ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఆ రోజుల్లో బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రాన్ని తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ ఇకముందు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే పై చేయి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో కష్టపడి పార్టీకి మంచి పేరు తెచ్చి ఎన్నికల్లో గెలిపించాలని కోరిన కొల్చారం మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీకి నిత్యం చేదోడు వాదోడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలపరుస్తా కొల్చారం గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా దేవన్న గారి శేఖర్ కొల్చారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి మైనార్టీ సెల్ నాయకులు పహాద్ పాషా గోవర్ధన్ లక్ష్మయ్య రాంరెడ్డి కుమార్ గౌడ్ అక్రమ్ ఆశన్న గారి శ్రీశైలం మురళి పంతులు దేవన్న గారి ప్రశాంత్ యాదగిరి భాగేష్ చౌరి గారి సంతోష్ నర్సింలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్, జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యం

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి

## బిజెపిలో చేరిన కాజీపల్లి యువకులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



రానున్న మున్సిపాలిటీ,జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం తథ్యం అని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు, ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు జిల్లా అధ్యక్షురాలు గోదావరి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యువకులను కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్ , టిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. బిజెపికి మద్దతుగా ప్రజలు నిలిచారన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు ఆయా పార్టీల కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారని స్పష్టం చేశారు. ఇదే ఊపును కొనసాగిస్తూ వచ్చే మున్సిపల్, జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం సత్యం అని అన్నారు. బిజెపి 163 నుంచి 1,000 కి పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిజెపిలో చేరిన యువకుల పేర్లు కొండా వెంకట్, వేణు యాదవ్, సాయి యాదవ్, నరేష్ యాదవ్, కిషోర్ యాదవ్, గౌరీ, రాహుల్ యాదవ్, సాయి యాదవ్, వినోద్ బోయిని, శృతిష్ యాదవ్, కొండ రాకేష్, మహేష్, జి .సాయి యాదవ్, అరుణ్ యాదవ్, వంశీ యాదవ్, రాకేష్ యాదవ్, శ్రీను, అభిలాష్, సాయిరాం యాదవ్, సునీల్, పృధ్వి, సాయి బోయిని, కార్తీక్, వినోద్, నవీన్, విక్కీ, పెద్ద ఎత్తున యువకులు బిజెపి పార్టీలోకి చేరారు.కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కొండరాజు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ,కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపుమేరకు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టినారు. రమేష్ జోషి మాట్లాడుతూ! ఉపాధి హామీ పథకం 90% నిధులకు బదులు 60 శాతం కేంద్రం వాట, 10% నిధులకు బదులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంపై మోపడం తగదు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును, చిత్రాన్ని తొలగించడం న్యాయం కాదు అన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు మాట్లాడుతూ! ఉన్న పేర్లను మార్చి కొత్త పేరు ను పెట్టడం అభివృద్ధి కాదు ,ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలన్నారు. పల్లెల్లో ఎంతో ఉపయోగంగా ఉన్న ఉపాధి హామీ పథకమును తొలగించరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,కార్యకర్తలు ప్రజలు ,పాల్గొన్నారు.

# రామచంద్రపురం పట్టణంలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆల్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వినతి పత్రం

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



రామచంద్రాపురం పట్టణ ప్రజలు, నాయకులము మరియు పుర ప్రముఖులముతో పటాన్చెరు %మీూా% గౌరవ శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారిని కలిసి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.హెచ్.ఎం.సిని విస్తరిస్తూ వార్డులు సర్కిల్ జోనల్ కార్యాలయాలను పునర్విభజన చేయడంతో. ఈ పునర్విభజన వల్ల గత 20 సంవత్సరాల క్రితమే జిహెచ్ఎంసి గా రామచంద్రపురం పట్టణాన్ని, పటాన్చెరు %ు% రామచంద్రపురం పట్టణాలను ఉమ్మడి సర్కిల్ గా కొనసాగుతున్నాయి. పునర్విభజనలో రామచంద్రపురం పట్టణంలోని రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్లను గతంలో ఉన్న పటాన్చెరు %ు% రామచంద్రపురం సర్కిల్ 22 నుంచి తొలగించి నూతనంగా అమీన్పూర్లో సర్కిల్ నంబర్ 47 అమీన్పూర్ పేరుతో ఏర్పాటు చేసినటువంటి సర్కిల్ కార్యాలయంలో రామచంద్రపురం పట్టణానికి సంబంధించిన రామచంద్రపురం, భారతీ నగర్ డివిజన్లను కలపడంతో ఈ ప్రాంత ప్రజలకు తీవ్రమైన అన్యాయం అసౌకర్యం కలుగుతుంది. కావున అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో ఉండే జాతీయ రహదారి పక్కన బీరంగూడ కమాన్ సమీపంలో సుమారు 1/2 ఎకరా స్థలంలో గతంలో రామచంద్రాపురం మండల ఎంపీడీవో కార్యాలయంగా మరియు అమీన్పూర్ ఎంపీడీవో కార్యాలయంగా ఉన్నటువంటి ఈ కార్యాలయాన్ని నూతన సర్కిల్ నంబర్ 47 రామచంద్రాపురం పేరుతో వినియోగించుకొనుటకు కార్యాలయము స్థలము ఉన్నందున. ఇట్టి విషయాన్ని బహుళ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మీరు ప్రభుత్వంతో అధికారులతో చర్చించి సవరింపజేసి ఈ ప్రాంత ప్రజల న్యాయమైన కోరికను నెరవేర్చాలని కోరడంతో, వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ అన్ని పార్టీల నాయకులు %జీూజ% నాయకులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిమెల ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతి అందజేసిన రాజ్ కుమార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాల్వగడ్డ రాజ్ కుమార్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**




వెలిమెల గ్రామ యువత క్రీడల్లో రాణించేందుకు వారికి కావాల్సిన అవసరాలను అందించేందుకు ఎలవేళల అందుబాటులో ఉంటానన్ని రాజ్ కుమార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాల్వగడ్డ రాజ్ కుమార్ అన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో కొల్లూరు %ూదీ% క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించిన వెలిమెల ప్రీమియర్ లీగ్ 5 వ ఎడిషన్ క్రికెట్ పోటీల విజేతలకు రాజ్ కుమార్ బహుమతులు అందజేశారు. విన్నర్, రన్నర్ తో పాటు సెమీఫైనల్ లో చోటు దక్కించుకున్న జట్టుకు ప్రైజ్ మనీ అందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల విన్నపం మేరకు తెల్లాపూర్ డివిజన్ పరిధిలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటు కు కృషి చేస్తానని రాజ్ కుమార్ హామీ ఇచ్చారు..

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై గ్రేటర్ బొల్లారంలో కాంగ్రెస్ నాయకులు నిరసన

**జిన్నారం మేజర్ న్యూస్:**



పేదలు,గ్రామీణ కూలీలకు భరోసాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడం పై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి'ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి పీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ పేదలు, కూలీలకు ఉపాధి హామీ పథకం భరోసాగా ఉండేది అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే గాంధీ పేరు మార్పుతో కుట్ర పన్నిందన్నారు. కేంద్రం వైఖరిని అడుగడుగున ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్లరు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చంద్రారెడ్డి, రాజ్ గోపాల్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, నరేందర్, ధర్మరావు, శేఖర్, రాజు, శీను, లక్కన్, దిగంబర్, యువజన నాయకులు బషీర్, శంకర్, శీను, ఇమ్రాన్, నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ కక్ష సాధింపు

**అందోల్ మేజర్ న్యూస్:**

పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని తొలగించేందుకు కేంద్రం చేస్తున్న దుశ్చర్యలకు నిరసనగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, మాజీ కౌన్సిలర్ ఎస్. సురేందర్ గౌడ్, పట్లోళ్ల ప్రవీణ్, కోరబోయిన నాగరాజు, మాజీ ఎంపిటిసి డిజి వెంకటేశం, సర్పంచులు సునీత అశోక్, సునీత మహిపాల్, పృధ్వి రెడ్డి, మల్లేశం, రవీందర్, సునీత మహిపాల్, గజేందర్ గౌడ్, మల్లేశ్వరి, హనుమంతు, డైరెక్టర్ చిట్యాల మధు, నాయకులు డీ. శ్రీనివాస్, గుర్రం కృష్ణ, ప్రవీణ్, రాజశేఖర్ జి షాన్, పాల్గొన్నారు.